
హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫాంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు:**
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్‌సైట్: www.itsgdstudio.com)


కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే - ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.

* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచితంగా పంపిణీ చేయవచ్చు.



హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.


©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం:**

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాలలో "బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు:**

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
    - పిల్లల వయస్సు
    - బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
    - క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము:**

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
    - ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
    - యేసుప్రభువు నిజమైన దేవుడు

- మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు
- పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.
* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 4: మోషే, ఇశ్రాయేలీయుల చరిత్ర గురించి పరిచయము . . . . . . . . . . . . . . 1
2. సీనాయి పర్వతం . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 2

## అధ్యాయము 1: Series 4: మోషే, ఇశ్రాయేలీయుల చరిత్ర గురించి పరిచయము

దేవుడు అబ్రాహాముకు చేసిన వాగ్దానాలు నెరవేరు సమయం వచ్చింది. అబ్రాహాము సంతానము ఐగుప్తు దేశములో అధికంగా విస్తరించింది. దేవుడు వాగ్దానము చేసిన కనాను దేశానికి ఇశ్రాయేలీయులు తిరిగి వెళ్ళవలసిన సమయం వచ్చింది. ఐగుప్తు దేశము నుండి కనాను దేశమునకు ఇశ్రాయేలీయులు చేసిన ప్రయాణం ఎంతో ఆసక్తికరమైనది.

ఇశ్రాయేలీయులను పంపించుమని మోషే ఫరోను అడగడం ద్వారా మన పాఠములు ప్రారంభమై మోషే మరణముతో పూర్తి అవుతాయి. మోషే జీవితంలోని 40 సంవత్సరములు ఇందులో చాలా విపులంగా గా వివరించబడ్డాయి. ఈ విషయాలన్నీ మోషేచేత వ్రాయబడ్డాయి.

ఐగుప్తు దేశం మీద పది తెగుళ్ళు, ఎర్ర సముద్రమును పాయలుగా చేయుట, మన్నా కురిపించుట, బండలో నుండి నీరు పంపుట వీటన్నింటిలో దేవుడు వారికి తోడుగా ఉండి నడిపించాడు అని మనము గ్రహించవచ్చు.

ఏ విధముగా జీవించాలి అనే విషయాన్ని దేవుడు పది ఆజ్ఞల ద్వారా మోషేకు వివరించాడు. కాని ఇశ్రాయేలీయులు దేవుని ఆజ్ఞలను అనేకమార్లు అతిక్రమిస్తూ, ప్రభువును విశ్వసించని వారుగా ఉన్నారు. వారి అవిధేయత వలన 40 సంవత్సరములు వారు అరణ్యములోనే తిరుగులాడ వలసి వచ్చింది. మోషే తన మరణానికి ముందు కూడా ప్రభువుకు విధేయులుగా ఉండమని ఇశ్రాయేలీయులను హెచ్చరించాడు. మోషే మంచి నాయకుడు, కానీ కాదేషు దగ్గర చూపిన అవిధేయత వలన వాగ్దాన దేశములోనికి ప్రవేశించ లేకపోయాడు.

ఈ పాఠాలన్నింటిలో దేవుని స్వభావమును, ఆయన ఆజ్ఞలు కట్టడలు గురించి మనము తెలుసుకుంటాము.

* దేవుని నమ్మకత్వం - తన జనులకు చేసిన వాగ్దానములు నెరవేర్చుట (1వ పాఠము)
* దేవుని శక్తి - తెగుళ్ళు - ఎర్ర సముద్రమును దాటించుట (2, 4 పాఠములు)
* దేవుని ప్రేమ, వాత్సల్యము - అరణ్యములో అవసరములు తీర్చుట (5, 6 పాఠములు)
* దేవుని పరిశుద్ధత - సీనాయి పర్వతం (7, 8 పాఠములు)
* దేవుని కోపము - పాపమును శిక్షించుట (9, 10 పాఠములు)
* దేవుని దయ - పస్కా పండుగ, సర్పమును పైకి ఎత్తుట (3,11 పాఠములు)

ప్రభువు యొక్క అద్భుత కార్యాలను చూచే ఆధిక్యత ఇశ్రాయేలీయులకు దొరికింది. ఇశ్రాయేలీయులు ఇవన్నీ చూచి ప్రభువును ప్రేమించడానికి బదులుగా ఎంతగానో తిరగబడటం మనము చూస్తాము. మానవ హృదయము యొక్క చెడుతనము దీనిని బట్టి గ్రహించవచ్చు.దేవుడు మన యెడల చూపిస్తున్న ప్రేమకు ప్రతిగా మనము ఎంతో విధేయులమై జీవించాలి అని పిల్లలకు నేర్పించాలి. దేవుని గురించి తెలిసి కూడా ఆయన నుండి దూరముగా వెళ్లడం ఎంతో భయంకరమైన విషయం.

# అధ్యాయము 2:  సీనాయి పర్వతం

నిర్గమ 19:1-20,21; హెబ్రీ 12:18-21

**ఉద్దేశ్యము**: దేవుడు పరిశుద్ధుడు అని బోధించుట. ప్రభువైన యేసును గురించి మనము నేర్చుకుంటున్నప్పుడు ఆయన స్వభావము, గుణ లక్షణాలను గురించి అర్థం చేసుకోగలము .

**ముఖ్యాంశము**: ముఖ్యమంత్రి మీ స్కూల్ ని చూడడానికి వస్తున్నాడు అనుకోండి. అప్పుడు మీరు ఏమి చేస్తారు? ఎన్నో రోజుల ముందు నుండి మీ స్కూల్ ని శుభ్ర పరుస్తూ ఉంటారు. స్కూల్ అంతా శుభ్రం చేసి రాళ్లు అన్నీ తీసేసి స్కూల్ కి రంగులు వేస్తారు. ఆ రోజు శుభ్రంగా ఉండే యూనిఫాం ఇస్త్రీ చేసి వేసుకుని, తల చక్కగా దువ్వుకుని స్కూల్ కి రమ్మని చెప్తారు కదా! ముఖ్యమంత్రి వచ్చే సమయానికి అందరూ స్వాగతం చెప్పడానికి ఎదురుచూస్తుంటారు. ముఖ్యమంత్రి గారు ప్రసంగించే సమయంలో మాట్లాడకుండా అందరూ శ్రద్ధగా వినాలని ముందుగానే నీకు సూచనలు ఇస్తారు ఎందుకు? ముఖ్యమంత్రి ఎంతో ప్రాముఖ్యమైన వ్యక్తి కనుక ఆయన మాటలు అందరూ జాగ్రత్తగా వినాలి అని అందరూ అనుకుంటారు. ఈరోజు ముఖ్యమంత్రి లేదా ప్రధానమంత్రి కంటే గొప్పవ్యక్తి మాటలు మనము విందాము . ఆ వ్యక్తి ఎవరో మీరు ఊహించగలరా? అవును దేవుడు - ఎంతో ముఖ్యమైన విషయాలను చెప్పడానికి దేవుడు పరలోకము నుండి దిగి వచ్చాడు.

**గతావారము**: ఎర్ర సముద్రము దాటిన ఇశ్రాయేలీయులకు మూడు రోజుల ప్రయాణం తరువాత ఏ సమస్య ఎదురైంది? అప్పుడు వారు ఏమి చేశారు? దేవుని పట్ల ఇశ్రాయేలీయులు ఎలా ప్రవర్తించారు? ఇశ్రాయేలీయుల దాహము దేవుడు ఎలా తీర్చాడు? తరువాత వారి ప్రవర్తనలో ఏమైనా మార్పు కలిగిందా ? ఏలీము ప్రాంతం ఎలా ఉంది? వారికి తిరిగి దాహము వేసినప్పుడు దేవుడు బండ లో నుండి వారికి సమృద్ధిగా నీటిని ఇచ్చాడు. అయినా ఇశ్రాయేలీయులు మరలా మరలా సణుగుట మానలేదు.

**సిద్ధపాటు (నిర్గమ 19 :1-15)**: అరణ్యములో, ఎడారిలో వారి ప్రయాణంలో దేవుడు ఎంతో అద్భుతంగా ఇశ్రాయేలీయులకు ఆహారమును నీటిని సమకూర్చినట్లు మనము చూసాము. వారు ఎఱ్ఱ సముద్రమును దాటి దాదాపు 3 నెలలు దాటింది. దేవుడు మేఘస్తంభము, అగ్ని స్తంభము ద్వారా వారికి దారి చూపుతూ ఉంటే ఇశ్రాయేలీయులు వెంబడిస్తూ ప్రయాణిస్తున్నారు .

ఇప్పుడు గొప్ప రాళ్లు గల ఎత్తయిన సీనాయి పర్వతం ఎదుటికి వారు వచ్చారు. ఈ పర్వతము మోషే 40 సం లు తన మామ మందను మేపిన పర్వతము. ఇక్కడే దేవుడు కాలుచున్న పొదలో నుండి మోషేతో మాట్లాడి తిరిగి ఇశ్రాయేలీయులను అక్కడకు తీసుకొని వస్తాను అని వాగ్దానం చేసాడు (నిర్గమ 3:12). వారు ఆ పర్వతము ఎదుట తమ గుడారములు వేసుకొని అక్కడ ఉన్నారు. ఇది ఇశ్రాయేలీయులకు చాలా ముఖ్యమైన సమయము. మూడు దినములలో దేవుడు దిగి వచ్చి వారిని దర్శిం చబోతున్నాడు. దేవుడు ఇశ్రాయేలియుల పట్ల ఎంతో శ్రద్ధ కలిగిన వాడు కనుక వారికి కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్పాలని ఇష్టపడ్డాడు. దేవుడు మోషేతో - "నీవు ఇశ్రాయేలీయులకు తెలుపవలసినది ఏమనగా మీరు నా మాట శ్రద్ధగా విని నా నిబంధనలను అనుసరించి నడిచిన యెడల మీరు నా సమస్త దేశ జనములలో నాకు స్వకీయ సంపాద్య మగుదురు అని చెప్పుము" అని వివరించాడు. మోషే తిరిగి వెళ్లి ఇశ్రాయేలీయులకు దేవుని మాటలను తెలియజేయగా వారందరూ అందుకు ఏకముగా అంగీకరించారు. దేవుడు తిరిగి మోషేను పిలిచి మూడవ నాటికి ప్రజలందరి కన్నుల యెదుట సీనాయి పర్వతం మీదికి దిగి వస్తాను అని చెప్పాడు. ప్రజలు తమను తాము పరిశుద్ధ పరచుకొనాలి అని ఆజ్ఞాపించాడు. దేవుడు ఇశ్రాయేలీయులకు తన మాటలను వినిపించనై యున్నాడు .

వారు తమ బట్టలు ఉదుకుకొని ప్రతి విధమైన అపవిత్రతకు దూరముగా ఉండి సిద్ధపడాలి అని దేవుడు మోషేకు వివరించాడు. ఇశ్రాయేలీయులు పర్వతము ఎక్కకుండా దాని అంచులు ముట్టకుండా చుట్టూ సరిహద్దులు ఏర్పరచుమని దేవుడు మోషేకు ఆజ్ఞా పించాడు. వారు ఆ పర్వతమును తమ చేతులతో కూడా తాకకూడదు అని దేవుడు ఖచ్చితమైన విధిని ఏర్పరచాడు. పర్వతము ముట్టుకొను ప్రతివాడు మరణశిక్ష పొందాలి అని దేవుడు చెప్పాడు. పరిశుద్ధుడైన దేవుడు ఆ పర్వతము మీద ఉన్నాడు గనుక వారు తప్పక వాటిని పాటించాలి .

**దేవుని సన్నిధి ( నిర్గమ19:16-25)**: మూడవనాడు ఉదయము ఉరుములు,మెరుపులు మేఘములు ఆ పర్వతమును కమ్మివేశాయి. అప్పుడు గొప్ప బూర ధ్వని ఆ పర్వతము మీద వినిపించింది. అప్పుడు మోషే పాళెములో నుండి ప్రజలను బయటకు పిలిచినప్పుడు వారు పర్వతం దగ్గర మోషే ఏర్పరచిన సరిహద్దులకు అవతల నిలబడ్డారు. ఉరుములు మెరుపులు బూరధ్వని వినినప్పుడు వారు ఎంతగానో భయపడ్డారు. అప్పుడు ప్రభువు అగ్నిలో సీనాయి పర్వతం మీదికి దిగి రాగా అదంతయు ధూమము (పొగ) తో నిండిపోయింది. అది వారికి అగ్నిపర్వతము వలె కనిపించి ఉండవచ్చు. ఆ బూర ధ్వని అంతకంతకు ఎక్కువకా సాగింది . అప్పుడు ఆ పర్వతము భూకంపం వచ్చినట్లు కంపించింది. అప్పుడు దేవుడు మోషేను పైకి పిలువగా మోషే ఎక్కిపోయాడు. అప్పుడు దేవుడు మోషేతో - "ప్రజలు చూచుటకు ప్రభువు వద్దకు హద్దుమీరి వచ్చి వారిలో అనేకులు నశింపకుండునట్లు నీవు దిగిపోయి వారికి ఖండితముగా ఆజ్ఞాపించుము" అని చెప్పాడు. తన ప్రజలు నశించుట దేవునికి ఎంత మాత్రం ఇష్టం లేదు. ఆ కొండను చూచిన ప్రజలు భయంతో వణికిపోయారు. మోషే కూడా ఆ దర్శనమును చూచి మిక్కిలి భయపడి వణుకుచున్నాడు అని బైబిల్ లో వ్రాయబడింది (హెబ్రీ 12:21).

**దేవుడు మాట్లాడుట (నిర్గమ.20:1- 18; ద్వితీ. 4:33)**: దేవుడు ఆ కొండ మీద నుండి ఇశ్రాయేలీయులకు పది ఆజ్ఞలు ఇచ్చాడు. వీటిని గురించి వచ్చే వారం వివరంగా తెలుసుకుందాము. దేవునికి ప్రీతికరంగా జీవించుటకు ఇశ్రాయేలీయులు అనుసరించవలసిన ముఖ్యమైన ఆజ్ఞలు ఇవే. అప్పుడు ఇశ్రాయేలీయులు మోషే తో - "నీవు మాతో మాటలాడుము మేము విందుము. దేవుడు మాతో మాటలాడిన యెడల మేము చనిపోవుదుము" అని చెప్పి ఆ పర్వతమునకు దూరంగా నిలబడ్డారు . అందుకు మోషే వారితో - "భయపడకుడి మిమ్ములను పరీక్షించుటకును, మీరు పాపము చేయకుండునట్లు ఆయన భయము మీకు కలుగుటకును దేవుడు వేంచేసెను" అని ధైర్యపరచాడు. (నిర్గమ 20:20) ఇశ్రాయేలీయులను అహరోనుకు అప్పగించి మేఘములతో నిండియున్న పర్వతము మీదికి దేవుని దగ్గరకు మోషే ఎక్కి పోయాడు. దేవుడు మోషేకు అనేకమైన ఆజ్ఞలు ఇవ్వబోతున్నాడు.

సీనాయి పర్వతం మీద మోషే ప్రభువుతో కలిసి 40 రోజులు 40 రాత్రులు వున్నాడు. దేవుడు రెండు రాతి పలకల మీద పది ఆజ్ఞలను తన వ్రేలితో వ్రాసి మోషేకు ఇచ్చాడు. దేవుడు ఇంకా ఎన్నో కట్టడలను మోషేకు వివరించాడు. వాటి ప్రకారమే ఇశ్రాయేలీయులు నడుచుకోవాలి అని దేవుడు ఆశించాడు. వారు ఏమి చేయాలో ఏమి చేయకూడదో వివరముగా తెలియ చేశాడు. ఆ సమయంలో ఇశ్రాయేలీయులు తమ గుడారములలోనికి తిరిగి వెళ్ళి మోషే కోసం ఎదురు చూడసాగారు.

**ప్రత్యక్షపు గుడారము ( నిర్గమ.25: 27, 40: 38)**: పర్వతము మీద దేవుని సన్నిధిలో ఉన్నపుడు, ఇశ్రాయేలీయులు దేవుని ఆరాధించవలసిన విధి విధానాలను కూడా దేవుడు మోషేకు వివరించాడు. ప్రత్యక్షపు గుడారము అని పిలువబడే దేవుని నివాస స్థలమును కట్టుటకు మోషేకు అన్ని సూచనలు ఇవ్వబడ్డాయి. అది ప్రజలు వచ్చి దేవుని ఆరాధించుకొనదగిన స్థలమై ఉండాలని దేవుడు కోరుకున్నాడు. అది గుడారము వలె తయారు చేసిన ఎడల ఇశ్రాయేలీయులు తమతో పాటు తీసుకొని పోవుటకు వీలవుతుంది అని దేవుని ప్రణాళిక. దేవుడు తాను చెప్పిన సూచనలను ఖచ్చితంగా పాటించి ప్రత్యక్షపు గుడారము నిర్మించాలి అని మోషేకు ఆజ్ఞా పించాడు. ఆ మందిరము పది తెరలతో చేయునట్లు ఆజ్ఞాపించాడు. ప్రతి తెర పొడుగు 28 మూరలు, వెడల్పు4 మూరలు ఉండాలి అని చెప్పాడు. ఆ మందిరము చుట్టూ ఎవరూ తొంగి చూడకుండునట్లు ఎత్తుగా కట్టాలి. లోపల ప్రత్యేకమైన సామానులు తయారు చేయాలి.

గుడారము లోపల నిబంధన మందసము అని పిలువబడే చిన్న పెట్టె వంటిది తయారు చేయాలి. ఈ మందసములోనే మోషే పది ఆజ్ఞల పలకలను ఉంచాడు. ఈ గుడారమును చేయుటకు ఎంతో విలువైన, ప్రశస్తమైన వస్తువులు ఉపయోగించవలసి ఉన్నది. ఇశ్రాయేలీయులను బంగారు,ఇత్తడి, నీల ధూమ్ర రక్తవర్ణములుగల మేక వెంట్రుకలు, ఎరుపు రంగు వేసిన పొట్టేళ్ల తోళ్లు, సముద్రవత్సల తోళ్లు, తుమ్మ కర్రలు, ప్రదీపమునకు తైలము, సుగంధ సంభారములు, లేతపచ్చలు, ఏఫోదుకు పతకమునకు చెక్కు రత్నములను మనఃపూర్వకముగా తీసుకుని రావలసిందిగా దేవుడు ఆజ్ఞాపించాడు. మోషే కొండ దిగి వచ్చిన తరువాత దేవుడు చెప్పిన కొలతలు సూచనల ప్రకారము ప్రత్యక్షపు గుడారము నిర్మించుట మొదలుపెట్టారు. ప్రత్యక్షపు గుడారపు నిర్మాణం పూర్తి అయిన తరువాత మేఘము దానిని కమ్మగా ప్రభువు తేజస్సుతో మందిరము నిండిపోయింది (నిర్గమ 40:34). దేవుడు ప్రత్యకమైన రీతిలో తన సన్నిధిని ఆ ప్రత్యక్షపు గుడారములో ఉంచుతాను అని వారికి వాగ్దానము చేశాడు. పగటి పూట నడిపిస్తున్న మేఘస్తంభము రాత్రి వేళ నడిపి-

స్తున్న అగ్ని స్తంభము ఇప్పుడు ప్రత్యక్షపు గుడారము పైన నిలువసాగాయి. దేవుని సన్నిధి తమతో ఉన్నది కనుక ఎంతో క్షేమంగా ఉండగలము అనే ధైర్యంతో ఇశ్రాయేలీయులు ఉన్నారు.


**సందేశము**: దేవుడు సీనాయి పర్వతం మీదికి దిగి వచ్చుట ఈరోజు మన పాఠము. పర్వతము మీద జరిగిన విషయాలు ఇశ్రాయేలీయులను భయపెట్టడానికి కాదు గాని దేవుని పరిశుద్ధతను వారు గ్రహించటానికే జరిగాయి. ఆయన పరిశుద్ధుడు కనుక వారు తనను సమీపించ లేరు అని దేవుడు వారికి తెలియపరిచాడు. తన అద్భుతమైన శక్తిని ఇశ్రాయేలీయులు అర్థం చేసుకొనుటకు దేవుడు ఆ రీతిగా చేశాడు. దేవుని మాటలు శ్రద్ధగా విని విధేయత చూపునట్లు ఆ కొండమీద సంఘటనలు జరిగాయి.

**అన్వయింపు** : మనము కూడా దేవుని గొప్పతనం గురించి అర్థం చేసుకోవాలి. కానీ ఆయనను చూడకుండా ఎలా అర్థం చేసుకోగలము? ప్రభువైన యేసు పరలోకమును విడిచి భూమి మీదికి వచ్చి నివసించుట ద్వారా దేవుని ప్రత్యక్ష పరిచాడు (యోహాను1 :18). యేసు పరిశుద్ధుడు ఆయన ఎన్నడూ ఎటువంటి తప్పు చేయలేదు. ఆయన పరిపూర్ణుడు. బాల్యము నుండి కూడా యేసు ఎన్నడూ అబద్ధం ఆడలేదు, దొంగిలించలేదు, తల్లిదండ్రులకు అవిధేయత చూపలేదు. యేసు గొప్పవాడు సర్వశక్తిమంతుడు - ఆయన నీటిని ద్రాక్షారసముగా మార్చాడు, మరణించిన వారిని తిరిగి లేపాడు. యేసు మంచివాడు,దయగలవాడు. గ్రుడ్డివారిని, కుంటి వారిని, రోగులను స్వస్థపరచాడు. యేసు ప్రేమ గలవాడు, క్షమాగుణం గలవాడు. ఎవరైనా వారి పాపముల విషయమై నిజముగా పశ్చాత్తాప పడితే ఆయన వారిని తప్పక క్షమిస్తాడు. మనము ఆయనకు లోబడి ఆయన మాటలు వినాలి. యేసును గూర్చి నేర్చుకోవడం, దేవుని గూర్చి తెలుసుకొనడం గొప్పఅద్భుతం.

మనము దేవుని మాటలన్నింటిని జాగ్రత్తగా విని బైబిల్ లో ఆయన మనకు ఆజ్ఞాపించిన వాటన్నిటికిని విధేయత చూపాలి. దేవుని ఆజ్ఞలు మనకు ఎంతో మేలుకరమైనవి అని మనము గుర్తించాలి.


**కంఠతవాక్యము**: " మీరు పరిశుద్ధులై యుండవలెను. మీ దేవుడనైన నేను పరిశుద్ధుడనై ఉన్నాను" లేవీయకాండము 19:2

# సీనాయి పర్వతం




దేవుడు పర్వతం మీదికి అగ్నిలా దిగి వచ్చాడు మరియు మోషే ఆయన దగ్గరకు వెళ్ళాడు. నిర్గమ 19

# సీనాయి పర్వతం



దేవుడు పర్వతం మీదికి అగ్నిలా దిగి వచ్చాడు మరియు మోషే ఆయన దగ్గరకు వెళ్ళాడు. నిర్గమ 19


ఇక్కడ మెరుపును అతికించండి & పైన చూపిన విధంగా
చిన్న పొగ మేఘాన్ని అతికించండి. అప్పుడు దీన్ని
ప్రధాన చిత్రానికి అతికించండి లేదా పిన్ను కొట్టండి.

# పదాలను వెతకండి

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| య | యా | జ | కు | లు | ఆ | ఆ | స | బ్బా | తు | య | ఢ |
| ర | లో | బ | డు | ప | ఛ | ర | ఆ | త | ఏ | ప | శ |
| భ | ఏ | ఋ | ప | రి | శు | ద్ధ | జ్ఞ | భి | ప | ఢ | ర |
| ఢ | ఆ | ఆ | భ | భ | ఆ | బూ | లు | భ | ప | ప | త |
| ని | బం | ధ | న | ఘ | రా | ర | ని | ధి | భి | ఘ | భి |
| స్వే | చ్ఛ | ఆ | ఛ | ఆ | ధ | య | ఉ | రు | ము | లు | భ |
| ఘ | ప | ర | ఆ | శ | న | భి | భ | భి | భ | ఢ | భి |
| భ | ఘ | గ | శ | భి | మె | రు | పు | లు | ఏ | ప | త |
| ఛ | భ | ద్ద | భ | ఛ | భి | పొ | గ | దా | ఛ | ఢ | ప |
| భ | ఏ | లు | ర | ఛ | త | భ | ఆ | స్యం | అ | ప | త |
| ఘ | భి | శ | ఛ | ఏ | ఆ | ర | భి | శ | గ్ని | త | ప |
| ర | ఘ | ఘ | శ | ఏ | శ | భి | ఛ | ర | భి | ఘ | ఆ |

**మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.**

1. ఆజ్ఞలు
2. నిబంధన
3. సబ్బాతు
4. ఆరాధన
5. లోబడు
6. నిధి
7. యాజకులు
8. పరిశుద్ధ
9. దాస్యం
10. స్వేచ్ఛ
11. గద్దలు
12. అగ్ని
13. పొగ
14. బూర
15. ఉరుములు
16. మెరుపులు